సూర్య
సేటి దినపత్రిక
గురువారం
16 నవంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

◆ వి ఆర్ సి మైదానంలో డిసెంబర్ 1నుండి 3వ తేదీ వరకు
◆ వేమిరెడ్డి దంపతులు వెల్లడి

# కార్తీక మాస లక్ష దీపోత్సవ కరపత్ర ఆవిష్కరణ





**నెల్లూరు ,మేజర్ న్యూస్** కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని డిసెంబర్ ఒకటో తేదీ నుండి మూడో తేదీ వరకు నగరంలోని వి ఆర్ సి మైదానంలో నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా బుధవారం లక్ష దీపోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామని పేర్కొన్నారు. డిసెంబర్ ఒకటి ,రెండు, మూడు తేదీలలో స్థానిక వి ఆర్ సి మైదానంలో చేపట్టే ఈ మహోత్సవానికి ప్రజలంతా హాజరై తీర్థ ప్రసాదాలను అందుకోవాలని పిలుపునిచ్చారు. మహోత్సవంలో భాగంగా మొదటి రోజు ఉదయం గణపతి పూజ, శ్రీ వైద్యనాథ్ మహా శివలింగ ప్రతిష్ట, మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకం, సాయంత్రం వివిధ సంస్కృతి కార్యక్రమాలు , సౌభాగ్య భువనేశ్వరి పీఠం పరమహంస రామానంద భారతి స్వామి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం, మహా శివుని విశేష భస్మాభిషేకం, విశేష హారతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండో రోజు ఉదయం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పంచ బిల్వార్చన, రుద్ర హోమం, లక్ష్మీ కుబేర హోమం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థాన ధీసులు, శ్రీ మచ్చరమహంస పరాబ్రాజక చార్య భారతి స్వామి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం, శ్రీ కృష్ణ భగవాన్ నవనీత సేవ కార్యక్రమాలు ఉంటాయని వేమిరెడ్డి దంపతులు వివరించారు. అలాగే మూడో రోజున ఉదయం చండీయాగం , శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం, మధ్యాహ్నం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ బుర్ర భాస్కర శర్మ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం, శివపార్వతుల శాంతి కళ్యాణ మహోత్సవం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలంతా లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసి శివుని కృపకు పాత్రులు కాగలరని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కంజర్ల భాస్కర్ శర్మ, ఆమంచర్ల వెంకట ప్రభాకర్ రావు, గంధం సునీల్ కుమార్, విజయ సారథి, వేద పండితులు గట్టుపల్లి పవన్ కుమార్ శర్మ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు ఏఎంసి చైర్మన్ గా పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి





**నెల్లూరు,మేజర్న్యూస్:** నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ (ఏఎంసీ) గా పేర్నాటి కోటేశ్వర్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరు ఎంపీ, వైసిపి రూరల్ నియోజకవర్గం ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఏఎంసి పదవికి పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి పేరును మంత్రి కాకాని దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన ఆ మేరకు ఆమోదం తెలిపి ప్రతిపాదనలు పంపిన వెంటనే ఆమోదముద్ర వచ్చింది. గత 25 సంవత్సరాలుగా నెల్లూరు జిల్లా రాజకీయాల్లో కోటేశ్వర్ రెడ్డి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఎన్ ఎస్ యూ ఐ, యూత్ కాంగ్రెస్ లో జిల్లా అధ్యక్షులుగా ఆయన నెల్లూరు జిల్లాలో అత్యంత చురుగ్గా పని చేశారు. అనేక పోరాటాల్లో పాలుపంచుకున్నారు. ఆ తర్వాత కాలంలో ఆయన కష్టానికి తగిన విధంగా పెద్ద పదవులు మాత్రం ఆయనకు రాలేదు. ఎట్టకేలకు ప్రస్తుతం నెల్లూరు ఏఎంసి చైర్మన్ పదవి ఆయనను వరించింది. ఆయనకు పదవి రావడంతో నెల్లూరు రూరల్ కు సంబంధించిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు ఆయన అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# డ్రాపౌట్స్ లేకుండా దృష్టి సారించండి

## - జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు



**వెంకటాచలం / నెల్లూరు (మేజర్ న్యూస్)**గ్రామాలలో బడి బయట డ్రాప్స్ అవుట్ గా మిగిలి ఉన్న పిల్లలందరూ నూరు శాతం పాఠశాలలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు, గ్రామ సంక్షేమ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణ అన్నారు.బుధవారం ఆయన వెంకటాచలం మండలం చెముడుగుంట జిల్లా పరిషత్ హై స్కూల్ , కుంకుమపూడి అంగన్వాడీ కేంద్రం, కసుమూరు కొండ కింద కాలనీ వద్ద ఫ్యామిలీ డాక్టర్ అమలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చెముడు

2వ పేజీ లో...

# ఉపాధ్యాయుల యాప్లపైఒత్తిడిని తగ్గించాలి- బీటిఏ జిల్లా అధ్యక్షుడు మణి సుబ్బు డిమాండ్.





**కావలి మేజర్ న్యూస్:** గుడ్లూరు మండలంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ (బిటిఏ) సభ్యత్వ నమోదు కార్యక్రమం కాంప్లెక్స్ లలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మణి సుబ్బు ఉపాధ్యాయులపై రకరకాల యాపిల్ ద్వారా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడం వల్ల బోధనకు ఆటంకం కలుగుతుందని కాబట్టి ప్రభుత్వం ఆలోచించి యాప్ లను ఒత్తిడిని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎం భాస్కర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల ముందు సిపిఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ప్రత్యామ్నాయాలు ప్రయత్నించడం దారుణమని తెలియజేశారు. ఓ పి ఎస్ తప్ప ఎలాంటి విధానాన్ని ఒప్పుకోమని అవసరమైతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మరో రాష్ట్ర కార్యదర్శి పి లక్ష్మయ్య మాట్లాడుతూ ,బి టి ఏ ఎల్లవేళలా ఉపాధ్యాయుల పక్షం నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, బహుజనులందరూ బిటిఏ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండలం అధ్యక్షులు చెక్క రవి ప్రధాన కార్యదర్శి బాలకోటయ్య నాయకులు మండల గౌరవ అధ్యక్షులు కేశవరావు ఉలవపాడు మండల ప్రధాన కార్యదర్శి మురళి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పఠణ అభ్యసన సామర్ధ్యాలు పెంపొందించాలి



**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉపాధ్యాయులు పఠ ణ అభ్యసన సామర్ధ్యాలను పెంపొందించాలని ఎంఈఓ షేక్ మస్తాన్ వలి సూచించారు బుధవారం మండలంలోని సంజీవరాజు పల్లి హరిజనవాడ బి జ్జం పల్లి మెయిన్ కొట్టాలపల్లి బోడ బండ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా బోధన ప్రణాళికలు మరియు బోధన ఉపకరణాలను తయారు చేసుకొని విద్యా బోధన చేయాలన్నారు నాడు నేడు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు త్వరి త గ తి న పనులు పూర్తి చేయాలన్నారు

# మా జగనన్న చెపితే చేస్తాడు.



## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక మున్సిపల్ పదో వార్డులో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని వైసిపి నాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే రామిరెడ్డికి వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. సంక్షేమ పథకాలను చూసి ఓటేయాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి అంటే జగనన్న చేసే అభివృద్ధి ఒక్కసారి చూడాలని ఆయన అంటూ రామాయపట్నం పోర్ట్ మరియు జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్ ఇలాంటి ఎన్నో నిరుద్యోగులకు ఉపయోగపడి ఉద్యోగాలు తెచ్చిపెట్టే పరిశ్రమలు స్థాపించారని, ఆనాడు జగన్మోహన్ రెడ్డి చెప్పిన రీతిగా ఈరోజు వాటిని నెరవేర్చారని, తెలుగుదేశం పార్టీ వైసిపి ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారనిఅవి మానుకోవాలని ఏదైనా అభివృద్ధి చేయ తలుచుకుంటే రండి మాతో కలవండి అంతేకానీ ఇటువంటి బురదజల్లే ప్రయత్నాలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి ప్రవీణ్ కుమార్ వార్డు నాయకులు కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య మాజీ జడ్పిటిసి కందుల శ్రీనివాసులు నాయబ్ రసూల్ వెంకటనారాయణ షేక్ సాహుల్ మహిళా నాయకులు వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రాపౌట్స్ లేకుండా దృష్టి సారించండి



గుంట జిల్లా పరిషత్ హైస్కూల్లో పిల్లలు ఎక్కువ మంది చేరే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ అరుణమ్మకు సూచించారు. మూడవ తరగతి నుండి పదో తరగతి వరకు ఉన్న పాఠశాలలో 12 మంది టీచర్లు,అధునాతన భవనాలు ఉండగా కేవలం 216 మంది విద్యార్థులు ఉండటంతో సంఖ్య మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని హెచ్ఎం ను ఆదేశించారు. డ్రాప్ ఔట్ లను గుర్తించి బడి మా నిన పిల్లలందరిని పాఠశాలలకు తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి తప్పిన వారినందరిని ఫీజులు కట్టించి పాఠశాలకు తీసుకువచ్చి మంచి బోధన ఇచ్చి మంచి మార్కులతో పాస్ అయ్యేవిధంగా చూడాలన్నారు. ఖాళీ గా వున్న వారిని స్కిల్ సెంటర్లో చేర్పించి శిక్షణ ఇవ్వాలన్నారు. పాఠశాలలో నాడు నేడు కింద జరుగుతున్న పెయింటింగ్, త్రాగునీటి వసతి తదితర అంశాలపై ఆరా తీశారు. పిల్లలకు అనువుగా ఉండే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. డ్రాప్ ఔట్ పై సంక్షేమ కార్యదర్శి సరైన సమాచారం ఇవ్వకపోవడంతో భాద్యతాయుతం గాపని చెయ్యాలని మందలించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి గంగా భవాని, సమగ్ర శిక్ష ఏపీసి, ఉషారాణి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్, ఎండిఓ ముజీబున్నీ సా తాసిల్దార్, ఎంఈఓ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలలో బరువు తక్కువగా ,ఎదుగుదలలేని పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. కుంకుమపుడి చెముడుగుంట అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ ఈరోజు సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. కుంకుమ పూడి అంగన్వాడి వర్కర్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడంతో ఆమెపై తగిన చర్య తీసుకోవాలని ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లు రిజిస్టర్ లు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో పరిశీలన చేయకపోవడంపై సిడిపిఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెలా పిల్లల బరువు తీసే సమయంలో సి డి పిఓలు, సూపర్వైజర్లు తప్పకుండా హాజరై అంగన్వాడి వర్కర్లకు సహకారం అందించాలన్నారు.ఐసిడిఎస్ పిడి హేనా సుజన్ , సీడిపిఓ పాల్గొన్నారు.అంతకు ముందు కసుమూరు లోని కొండ కింద కాలనీ వద్ద ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుతున్న తీరును పరిశీలించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పటిష్టంగా అమలు చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ వైద్య సిబ్బందికి సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను డాక్టర్ ప్రతిభ కలెక్టర్ కు వివరించారు.ఈ పర్యటనలో డి ఎం అండ్ హెచ్ ఓ పెంచలయ్య పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గా పిడూరు పెంచలయ్య



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )**భారతీయ జనతా పార్టీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గా పిడూరు పెంచలయ్యను నియమించారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు శీపా రెడ్డి వంశీధర్ రెడ్డి బుధవారం పెంచలయ్యకు నియామక ఉత్తర్వులను అందజేశారు. అలాగే కో కన్వీనర్ గా గడ్డమడుగు రమేష్ ను నియమించారు.

## కేజీబీవీలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన ఏఎస్పేటలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో లైబ్రేరియన్ ఓ శ్రీనివాసరాజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బాల సాహిత్యం జీవిత చరిత్రలు ఆధ్యాత్మికత ఆరోగ్య విషయ కంప్యూటర్ జనరల్ నాలెడ్జ్ తదితర గ్రంథాలను ప్రదర్శనలో ఉంచారు ఈ సందర్భంగా ఈ ప్రదర్శనను విద్యార్థినులు ఆసక్తిగా తిలకించారు ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ పి శ్రీ లక్ష్మమ్మ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా పిల్లల్లో ఊహాశక్తితో పాటు విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని తెలిపారు లైబ్రేరియన్ ఓ శ్రీనివాసరాజు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 20వ తేదీ వరకు జరుగుతాయని ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో సభ్యులుగా చేరి సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నాణేల సేకరణ కర్త ఎండి వాయిస్ ఉపాధ్యాయునిలు సిబ్బంది పాల్గొన్నారు

### ప్రారంభమైన ఇంపాక్ట్ కార్యక్రమం






**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**మాస్టర్ మైండ్స్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో మెగా ఇంపాక్ట్ కార్యక్రమాన్ని బుధవారం నెల్లూరు నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్తుకు చక్కటి బాటలు వేస్తూ ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నేటి విద్యార్థులు యువత వారిపై ఉన్న బాధ్యతలను గుర్తించి తమలోని నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలన్నారు. ఈ మోటివేషన్ క్యాంపు కు పెద్ద ఎత్తున విద్యార్థులు యువత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో
ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు, మాస్టర్ మైండ్స్ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్, మాస్టర్ మైండ్స్ ప్రిన్సిపాల్ బి. చైతన్యకుమార్ , లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు పినాకిని జిల్లా చీఫ్ అడ్వైజర్ చెవుల యుగంధర్, లయన్స్ డిస్టిక్ గవర్నర్ గౌతమ్, ఇంపాక్ట్ ఇన్చార్జి మల్లికార్జున్, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డీ. సునీల్, సైకాలజిస్ట్ సింగంశెట్టి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

### రేపు, ఎల్లుండి గుంటూరు మిర్చి ఆడిషన్స్

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**పి ఎస్ ఆర్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో రూపొందిస్తున్న గుంటూరు మిర్చి కార్యక్రమానికి సంబంధించి నెల్లూరు ఆదిత్య నగర్ లోని కార్యాలయంలో 18, 19 తేదీలలో ఆడిషన్స్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో శ్రీరామ్ మాట్లాడుతూ ఇప్పటికే తాను రాఘవగారిల్లు, రుద్ర, మైండ్ గేమ్, వేట, డైనమిక్ అనే ఐదు సినిమాల్లో హీరోగా నటించానని ఆరవ సినిమాగా గుంటూరు మిర్చి వస్తుందన్నారు. మరిన్ని వివరాలకు 93 47 209006ను సంప్రదించాలన్నారు.

# తెలుగుదేశం, జనసేన ఆత్మీయ సమావేశం







**- రాజకీయంగా ఎలా ముందుకు పోవాలి.**

**కార్యచరణను రూపొందిస్తాం**

**చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేస్తాం అలహరి, మాలేపాటి.**

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జనసేన ఆత్మీయ కలయిక సమావేశాన్ని కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలియ పార్టీ సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ కావలి ఇన్చార్జ్ అలహరి సుధాకర్ మరియు జనసేన కావలి, పట్టణ బోగోలు, అల్లూరు ,మండల నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొన్న తెలుగుదేశం జనసేన పార్టీలవారు ఒకరిని ఒకరు మొదటిగా పరిచయం చేసుకున్నారు. నియోజకవర్గ టిడిపి పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర మరియు ఇరు పార్టీల నేతలు మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన నాయకులు కష్టపడే యువత కలిసి ఉమ్మడిగా పనిచేసి ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అరాచక, దుర్మార్గపు పాలన నుంచి ప్రజలకు మంచి, ప్రశాంతమైన పరిపాలన అందించాలని తెలిపారు.
త్వరలో కమిటీ సమావేశాలు నిర్వహిస్తామని, ఇరు పార్టీల నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జిల ఆదేశానుసారం ఒక ప్రణాళిక ప్రకారం పార్టీ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు జనసేన ఇంచార్జ్ అళహరి సుధాకర్ మాట్లాడుతూ, నాయకులందరూ ఇరు పార్టీల వారికి అందుబాటులో ఉంటామని ఎన్నికల వ్యవస్థ తీరు పూర్తిగా మారిపోవడంతో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, అనుభవజ్ఞులైన నాయకులు, కష్టపడే యువత కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. అన్నదమ్ములవలె పనిచేసి కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీల జెండాను కలిపి ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జనసేన పార్టీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు మారుమ్రోగాయి ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతుల కోసం అదాని ఫౌండేషన్ కృషి

**ముత్తుకూరు నవంబరు 15( మేజర్ న్యూస్)** అదానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ జిల్లా పరిషత్ హైస్కూల్ కృష్ణపట్నం,ముత్తుకూర పాఠశాల లో మౌళిక వసతులు కల్పనకు కృషి చేస్తుందని ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్ రంజన్ తెలిపారు. బుధవారం ఉదయం, %గ్గా% హైస్కూల్ లో డెవలప్మెంట్ నీడ్ అసెస్మెంట్ మరియు ప్లానింగ్ కోసం హెచ్ ఎమ్ లు ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తో పోర్ట్ లో సమావేశం నిర్వహించడం జరిగింది .పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు తోపాటు పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. పాఠశాలలోని సమస్యలు పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు చర్చించి వాటిపై సమగ్ర నివేదికను తయారుచేసి పాఠశాలల అభ్యున్నతికి కృషి చేయాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు తో పాటు కార్యక్రమంలో




అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, కార్పొరేట్ అఫైర్స్ జి ఎం. కె. మృత్యుంజయ్ రామ్, డాక్టర్ సిహెచ్. రమేష్ బాబు, టి. అరుణ్, తదితరులు పాల్గొన్నారు .




### చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు స్వీట్స్ చాక్లెట్స్ పంపిణీ.

**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని అంగన్వాడి కేంద్రంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు బాల శైలజ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు స్వీట్స్ చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అంగన్వాడీ కేంద్ర నిర్వాహరాలు అంగన్వాడి చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపకురాలు బాల శైలజ మాట్లాడుతు మండలంలో కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న కాలంలో ఇలాంటి కార్యక్రమాలు అనేకం చేపడతామని ఆమె తెలిపారు.

# వినూత్నపథకాలు ..విభిన్న ప్రయోజనాలు

## మంచి జరిగితేనే ఓట్లు వేయాలంటున్న అరుదైన సిఎం జగన్మోహన్‌రెడ్డి

## ఎంపిపి "కేతా"





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రజలు ఈప్రభుత్వ పాలనలో తమకు మంచి జరిగితేనే రానున్న ఎన్నికల్లో ఓట్లేయాలనే అరుదైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని, అంతటి విశ్వాసం వ్యక్తం చేసే ముఖ్యమంత్రులు ఉండబోరని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అప్పారావుపాళెంలో ఎండివో పర్యవేక్షణలో మండలపరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మళ్ళీ జగనే ఎందుకు ఆంధ్రాకు అనే కార్యక్రమాన్ని నిర్వహించగా అతిథులుగా ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మిలు పాల్గొన్నారు. తొలుత ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాసంక్షేమపథకాల ఫలాల వివరాలను తెలిపేచ బోర్డులను వారు ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ సమీపంలో వైసిపి పతాకాన్ని నేతలు ఆవిష్కరించారు. గ్రామంలో ఇంటింటికెళ్ళి ప్రభుత్వసంక్షేమఫలాల వివరాల కిట్లను ప్రజలకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విభజనజరిగిన ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడంతోపాటు కరోనా వైపరీత్యంతో క్లిష్ట పరిస్థితి ఏర్పడినా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజల సౌకర్యాలు, ఆర్థికపరిస్థితిని గమనించి పాదయాత్రలో ఇచ్చిన హామీలేకాకుండా ఇతరత్రా పథకాలు, కార్యక్రమాలు, వ్యవస్థలు అమలుచేశారని, దాంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, మళ్ళీ జగనే సిఎం కావాలంటున్నారని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సహకారంతో అప్పారావుపాళెంలో 5కోట్లరూపాయల అభివృద్ధి పనులు జరిగాయని, భవిష్యత్తులో అదేమాదిరి అభివృద్ధి జరగాలంటే జగన్మోహన్‌రెడ్డి సిఎం కావాలని, విక్రమ్‌రెడ్డి ఎమ్మెల్యే కావాలని ఆమె పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు నేటి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని, జగన్మోహన్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డిలను ఎన్నుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి మెంబర్ పెమ్మసాని వేణమ్మ, మండలపరిషత్ పాలనాధికారి శ్రీనివాసరావు, మండల విస్తరణాధికారిణి టి.ఉషారాణి, సచివాలయ కన్వీనర్ చంద్రా హజరత్‌నాయుడు, నాయకులు పూర్ణచంద్రరావు, వెంకటరత్నం, సచివాల సిబ్బంది, వాలెంటీర్లు, గృహసారథులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న పాలనం సంతోషదాయకం

## డాక్టర్ "చిల్లూరు"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక అన్నివర్గాల సంక్షేమం, అందరి సంతోషం, పాలనాసౌలభ్యం కోసం వినూత్నపథకాలు అమలుచేశారని, జనాలకు విభిన్నతరహాలో ప్రయోజనాలు చేకూరాయని ఆత్మకూరు మండల జెడ్పిటిసి మాజీ సభ్యులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని విఆర్వోకార్యాలయ సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమపథకాల ప్రయోజనాలను వివరించే బోర్డులను మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అధ్యక్షతన ఆవిష్కరించారు. తొలుత సచివాలయ సమీపంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తమ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వెంకటరమణమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డాక్టర్ ఆదిశేషయ్య ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న పథకాలు, వ్యవస్థలు భారతావనికే ఆదర్శంగా నిలిచాయని, ఇతర రాష్ట్రాలవారు కూడా మన పథకాలను అధ్యయనం చేస్తున్నారని, తమ రాష్ట్రాల్లో అమలుకు యోచిస్తున్నారని, ఈపథకాలతో ప్రజల సంతోషంగా, సౌకర్యంవంతంగా ఉన్నారని డాక్టర్ పేర్కొన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డే కావాలంటూ ఎల్లెడలా జనాలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో వారు పర్యటించారు. పలువురు మహిళలతో కూడా వారు మాట్లాడగా తమకు మళ్ళీ సిఎం జగనే కావాలన్నారని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. రాష్ట్రంలో సచివాలయ,వాలెంటరీ,రైతుభరోసాకేంద్రాల ఏర్పాటు, విలేజ్‌హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు, జగనన్నసురక్ష, ఆరోగ్యసురక్ష కార్యక్రమాలు, సంక్షేమపథకాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. ఈసందర్భంగా పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ తదితరులు కూడా ప్రసంగించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్, కౌన్సిలర్లు తుమ్మల త్రివేణి, నోటి విజయజ్యోతి, పొడమేకల పెంచలయ్యయాదవ్, గంధళ్ళ వేణు, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, మొలబంటి రాజశేఖర్, షేక్ మహబూబ్‌బాషా, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్‌బాషా, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, కొప్పోలు చిన్నపురెడ్డి,ముజీబ్, రహీమ్, ముతీవుర్, నందవరం ప్రసాద్, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో కులగణన సర్వేకు శ్రీకారం

### -విజి, క్షేత్రపరిశీలనలో జాయింట్ కలెక్టర్

### - హాజరైన జిల్లా స్థాయి అధికారులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కులగణన సర్వే ప్రక్రియ ఆత్మకూరులో బుధవారం ఆరంభమైంది. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయి అధికారులు నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వారంతా వీడియోకాన్ఫరెన్స్ కార్యక్రమంలో వారంతా పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు, సాంకేతిక నిపుణులు కులగణన సర్వే నిర్వహించాల్సిన విధానం, ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నమోదు తదితరాలను వారు వివరించారు. రాష్ట్రంలో తొలుతగా పైలెట్ మున్సిపాలిటీలుగా కొన్నింటిని ఎంపికచేసి సర్వేప్రక్రియను ప్రారంభించారు. అందులో ఆత్మకూరు మున్సిపాలిటీని ఎంపికచేయడంతో స్థానిక అరుంధతీయసచివాలయ పరిధిలోని 12వవార్డు ప్రాంతంలో సర్వే ప్రారంభమైంది. అధికారుల బృందం సర్వే జరుగుతున్న ప్రాంతంలో క్షేత్రపరిశీలనగావించారు. అక్కడ సర్వే నిర్వహణా తీరు, యాప్‌లో నమోదు చేసే విధానాలను వారు నిశితంగా పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సందేహాలను రాష్ట్రస్థాయి అధికారులద్వారా నివృత్తి చేశారు. సర్వేను నియమావళి మేరకు ఇంటింటికెళ్ళి నిర్వహించాలని, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని అధికారులు సర్వేసిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సియివో బి.చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారిణి సుస్మితారెడ్డి, జిల్లా సాంఘికసంక్షేమశాఖ ఉపసంచాలకులు రమేష్, జిల్లా మైనారిటి కార్పోరేషన్ ఇ.డి డాక్టర్ నిర్మలాదేవి, జిల్లా సమగ్రగిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ మందా రాణి, ఆత్మకూరు ఆర్డీవో కె.మధులత, స్థానిక మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావు, తహశిల్దారు జగదీష్‌బాబు, ఎంపిడిపి పి.ఐజాక్‌ప్రవీణ్, బిసి సహాయసంక్షేమాధికారిణి ఎం.శ్రీదేవి,ఇంకా పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో బాలలదినోత్సవం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు తమవంతుగా సామాజికసేవా కార్యక్రమంగా మంగళవారం బాలలదినోత్సవాన్ని నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు యు.వి.కృష్ణారెడ్డి, ప్రధానకార్యదర్శి జి.వి.నారాయణరావుల ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ ఆదిశేషయ్య చిన్నపిల్లల వైద్యశాలలో చిన్నారులు, ఇతర రోగులకు హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య , యూనియన్ నాయకులు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. నెహ్రూజయంతిని పురస్కరించుకొని బాలలదినోత్సవం కార్యక్రమంలో భాగంగా వారు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. వారిని అందరూ అభినందించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఆదిశేషయ్య, యు.వి.కృష్ణారెడ్డి, జి.వి.నారాయణరావులతోపాటు అసోసియేషన్ నాయకులు ఓ.సుబ్రహ్మణ్యం, పి.రమేష్‌మోహన్‌బాబు, ఎస్.సుబ్బరాయుడు, ఎస్.వి.రమణయ్య, డి.రాఘవేంద్రరావు, ఎస్.వి.చలమయ్య, ఎం.సి.రత్నం, నారాయణరెడ్డి, పి.అంకయ్య, ఐ.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### నాడు నేడుతో పాఠశాలలకు మహర్దశ -

### ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాడు నేడు పథకంతో పాఠశాలల అభివృద్ధికి మహార్దశ కలిగిందని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మండలంలోని పూడేరు హైస్కూల్లో నాడు నేడు పథకం ద్వారా నిర్మిస్తున్న పాఠశాల అదనపు భవనాల స్లాబ్ నిర్మాణాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ పాఠశాలల్లో నాడు నేడు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారనితెలిపారు.నాడు నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలు మారాయని తెలియజేశారు. ఆమె వెంట హై స్కూల్ కమిటీ చైర్మన్ స్వరూప, వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు, ఏ, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుంబాక విజయసాయిరెడ్డి సూచించినట్లు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు కి విచ్చేసిన విజయసాయి రెడ్డి ని శాలువాలతో సత్కరించి పూలబొకేను అందచేశారు.

## సమగ్ర ఓటర్ జాబితా సహకరించాలి

**ఉదయగిరి మేజర్ న్యూస్** సమగ్ర ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు తాసిల్దారులు బిఎల్ఓ లతో సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ వోలు ఇంటింటికి తిరిగి ప్రస్తుతమున్న ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు సేకరిస్తారన్నారు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలన్నారు బి ఎల్ వోలు ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు సానా శ్రీనివాసరెడ్డి వివిధ మండలాల తాసిల్దార్ లు పాల్గొన్నారు

# రైతుల అభ్యున్నతి కోసం 'వ్యవసాయ సమీక్ష'

## ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

## వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుకు కృషి

## గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో అభివృద్ధి పనులు

## పొంగూరుకండ్రికలో గడప గడపకు మన ప్రభుత్వం

**మర్రిపాడు మేజర్ న్యూస్:**మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గ రైతాంగం ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, భవిష్యత్తులో ఇలాంటివి జరిగిన రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందచేసేందుకు వ్యవసాయరంగంలో నిష్ణాతులైన వారితో డిసెంబర్ 9న వ్యవసాయ సమీక్ష నిర్వహిస్తున్నామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం మర్రిపాడు మండలం భీమవరం సచివాలయం పరిధిలోని పొంగూరుకండ్రిక గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని వెంకయ్యస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.

అనంతరం గ్రామంలో ప్రతి గడపకు వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ లబ్ది కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను అందచేశారన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో అర్హులైన అందరికి సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. చిన్న చిన్న కారణాలతో అనర్హులుగా ఉన్న వారిని సైతం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులను చేసి వారికి సంక్షేమ పథకాలను అందచేశారన్నారు.

ప్రధానంగా రైతు భరోసా అందచేయడంతో భూముల విషయమై రైతులంతా తమ రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందకు వచ్చారని, దీంతో జిల్లా కలెక్టర్ ను కలసి రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించామని అన్నారు. ఇప్పటికే 30 వేల నోషనల్ ఖాతాలు, 8 వేల సాదాబైనామా కేసులు, 23 ఎకరాల చుక్కల భూములు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రతి సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.20లక్షలు నిధులు మంజూరయ్యాయని, అదనంగా మరో రూ.20లక్షలు నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. అంతేకాక అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామంలో అవసరమైన సీసీరోడ్లు, సైడ్ డ్రైయిన్లు లాంటి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, మిగిలిన పనులను కూడా పూర్తి చేస్తామని వివరించారు. డిసెంబర్ 9వ తేది నిర్వహించే వ్యవసాయ సమీక్షలో వ్యవసాయరంగంలో నిష్ణాతులైన వారిని పిలిపించి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందచేసే విధంగా చర్యలు తీసుకోనున్నామని వివరించారు. ఇలాంటి వ్యవసాయ సమీక్షలు ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం వ్యవసాయ సమీక్షల ద్వారా వారు అందచేసిన సలహాలు, అభివృద్ధి గురించి తెలుసుకునేందుకు వీలు కలుగుతుందని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 90 శాతం రైతులు ఉన్నందున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆత్మకూరు యువత కోసం వ్యవసాయాధారిత పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని, వ్యవసాయ సమీక్షకు రైతులకు ఆహ్వానం పంపనున్నట్లు వివరించారు.

## చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** బాలల హక్కులు వారోత్సవాలలో భాగంగా బుధవారం నా నాడు కస్తూరి దేవి విద్యాలయం నందు చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ చిడడల మనెమ్మ మాట్లాడుతూ పిల్లలు అందరూ వారికి ఉన్నటువంటి హక్కులను పూర్తిగా సద్వినయోగం చేసుకున్నప్పుడే,పిల్లల కి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.అంతేకాకుండా ప్రస్తుతం బాలబాలికలకు జరుగుతున్న



అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయింది కాబట్టి 18 సంత్సరాలు లోపు పిల్లలకు ఎటువంటి సమస్యలు వచ్చిన 1098 నంబర్ కు ఫోన్ చేసితెలియజేయమన్నారు .ఈ కార్యక్రమం లో సామాజిక సేవా కార్యకర్త మున్వార్ స్కూల్ సిబ్బంది , విద్యార్థినులు పాల్గొన్నారు.

### ఆత్మకూరులో ఘనంగా సహకారవారోత్సవ వేడుకలు

ఆత్మకూరు,మేజర్న్యూస్: ఆత్మకూరు పట్టణంలోని సిండికేట్ రైతుసేవాసహకార సంఘ కార్యాలయంలో మంగళవారం 70వ అఖిలభారత సహకారవారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. క్రిబ్కో కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో అతిధిగా ఈ సొసైటి చైర్మెన్ సానా వేణుగోపాల్రెడ్డి పాల్గొన్నారు. తొలుత సహకారపతాకాన్ని సానా వేణుగోపాల్రెడ్డి, క్రిబ్కో సేల్స్ఆఫీసర్ మురళీరెడ్డిలు ఆవిష్కరించారు. సహకారోద్యమం గురించి, సహకారసంఘాల ద్వారా ప్రజలకు, ప్రధానంగా రైతులకు లభిస్తున్న సేవలను వారు వివరించారు. రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సరసమైన ధరలతో అందిస్తుంటామని, వివిద రకాల రుణాలు సహకారసంఘాల ద్వారా లభిస్తాయని వేణుగోపాల్రెడ్డి, మురళీరెడ్డిలు వివరించారు. ఈకార్యక్రమంలో సొసైటి మేనేజింగ్ డైరెక్టర్ ఏ.ఎన్.శ్రీనివాసన్, సొసైటి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ సామ్రాట్ సియం జగన్ : పోలంరెడ్డి



## ముఖ్యఅతిదిగా హాజరైన ఎంపిపి, జడ్పీటీసీ

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సియం జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ సామ్రాట్ అని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు.మండలంలోని చిల్లకూరు సచివాలయం పరిధిలో మండల కన్వినర్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అను కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సియం జగన్ మోహన్ రెడ్డి 2019 నుండి ఈ నాలుగు సంవత్సరంలో చిల్లకూరు గ్రామ సచివాలయం పరిధిలోని లబ్దిదారులకు ఎంతేంత లబ్ది చేకూరిందొ ప్రజలకు వివరించారు.ఇలాంటి సంక్షేమం రానున్న రోజుల్లో ప్రజలకి అందాలంటే మరోసారి 2024 లో జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి సియం చిత్రపటానికి పాలాభిషేకం చేసి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,ఎంపిడిఓ సురేష్ బాబు,జేసీస్ కన్వినర్ కరుణం రఘు నాయుడు, సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, నాయకులు అట్ల కృష్ణయ్య,అట్ల గోపాల్, బండి బాలు సాగి జితేంద్ర, శ్రీపురం మునిరాజ, సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వినర్ ఇలుపూరి నాగరాజు, సోషల్ మీడియా మండల కన్వినర్ చెంబెటి వంశీ కుమార్, సిరమన సాయి,సగుటూరు నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనకు, సంక్షేమానికి దిక్సూచిగా మారిన జగనన్న.... మొయిళ్ళ గౌరీ.......

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్......** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ,రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారి సూచనల మేరకు 21 డివిజన్ లో జిల్లా మహిళా అధ్యక్షురాలు ,కార్పొరేటర్ మొయిళ్ల గౌరి ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు అవసరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయ డైరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి గారు.

మే నిఫెస్టో అంటే అధికారంలోకి రావడానికి చెప్పే మోసాలు ,అపద్దాలు అని రజువు చేసిన ఘనుడు చంద్ర బాబు అయితే ఒక్క సారి అవకాశ మిస్తే రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న,కరోన లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైన 99 శాతం మేనిఫెస్టో ని అమలు చేసి ఠంఛన్ గా సంక్షేమ పథకాలను అమలు చేసిన జగనన్న లాంటి నాయకుడే ఆంధ్రాకి అవసరం.

చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ఉన్నా ఎందుకు ఇలా బటన్ నొక్కి పేదలకి మంచి చేయలేదు. అదే రాష్ట్రం.. అదే బడ్జెట్‌తో జగనన్న 2.40 లక్షల కోట్లు నేరుగా బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాడు. మరి ఎందుకు ఈ పని గత ప్రభుత్వం చేయలేదు..? ఆ డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్లింది..? ఒక్కసారి ఆలోచన చేయాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగున్నరేళ్లలో అర్హులైన నిరుపేద ప్రజల ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి ఆర్థిక చేయూత నిచ్చి అన్ని రంగాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న.

మానవ వనరుల అభివృద్ధికి మించిన దూరదృష్టి ఉందా!

ఒక నాయకుడి సమర్థతకి ఇంతకంటే ఏం కావాలి?అందుకే ఏపీ నీడ్స్ జగన్

నాడు వైయస్ రాజశేఖర రెడ్డి గారి పాలనలో “108 సర్వీసు” ఎలా దేశంలో ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచిందో.. నేడు జగన్ అన్న పాలనలో కూడా ఇలా సంక్షేమంలోను, అభివృద్దిలోను, పరిపాలనలోను ఇతర రాష్ట్రాలకు ఏపీ దిక్సూచిగా



మారడానికి కారణం సీఎం జగన్ గారే ... అందుకే ఏపీ నీడ్స్ జగన్.

నెక్స్ట్ జనరేషన్ కి కూడా జగనన్న అంటే వెలకట్టలేని అభిమానం.

వారి జీవితాల్లో చదువుల దీపాలు వెలిగించి, వారి బంగారు భవిష్యత్తుకు కారణం అవుతారనే నమ్మకం!మీ కుటుంబానికి నా వల్ల మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి అని ధైర్యంగా ప్రజలను అడుగుతున్నారు. ఇలా అడిగే దమ్మున్న నాయకుడు జగనన్నే ఆంధ్రాకి అవసరం.

ఈ కార్యక్రమంలో %ూణజ% ప్రసాద్, మండల ఇంచార్జ్ పాతపాటి పుల్లారెడ్డి, జె.సి.స ఇంచార్జ్ మొయిళ్ల సురేష్ రెడ్డి, కార్పొరేటర్ మూలే విజయ భాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసుల రెడ్డి, కన్వీనర్స్ కృష్ణ మోహన్ రెడ్డి, రాజారెడ్డి, పెంచల నర్సారెడ్డి ,రజిని ,నాయకులు గృహసారథులు ,సచివాలయ సిబ్బంది,వాలంటీర్స్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కి జగన్ అనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించిన వైసిపి నాయకులు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలంలో బుధవారం అనేమడుగు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామానికి జగనన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రతి గృహానికి వివరించారు ప్రతి గృహానికి వెళ్లి మరల జగనన్నను గెలిపించాలని సంక్షేమ పథకాలను చూసి ఓటేయాలని వారు అభ్యర్థించారు. అనంతరం వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వివరాలు గల బోర్డు డిస్ప్లేను ప్రారంభించారు. సమావేశంలో జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ సన్నీ బోయిన ప్రసాద్ యాదవ్, కావలి రూరల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు జడ్పీటీసీ



సభ్యులు జంపాని రాఘవులు మండల సచివాలయ కన్వీనర్ శ్రీను మాజీ జెడ్పిటిసి కందుల శ్రీను ,గ్రామ సర్పంచ్ రంగారెడ్డి , ఎంపీటీసీ దాసు , ముక్కు సురేష్ , మండలం సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పాల మహేష్ , అధికారులు, వాలంటీర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో క్లస్టర్ల సమావేశాన్ని నిర్వహించారు.

కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం 4వ క్లస్టర్ ఇంచార్జ్ మరియు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర అధ్యక్షతన కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు క్లస్టర్ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యూనిట్ ఇంచార్జ్ లు శానం హరి, ఏ వెంకటేశ్వర్లు మరియు



బూత్ కన్వినర్లు, వార్డు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు బొమ్మి సురేంద్ర ప్రతి ఒక్కరితో మాట్లాడి తెలుగుదేశం పార్టీ గెలుపుకి తమవంతుగా కృషి చేయాలని, అదేవిధంగా వారి నుండి పార్టీ బలోపేతానికి తగు సలహాలను స్వీకరించారు. ప్రతి కార్యకర్త రోజులో ఒక గంట పార్టీకి పనిచేస్తే మన గెలుపు సులభతరం అవుతుందని సభ్యులకు సూచించారు. తదుపరి మన్నవ రవిచంద్ర మాట్లాడుతూ ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఓటు నమోదు ప్రక్రియ పక్కాగా జరగాలి

## ఆర్డిఓ మధులత




**అనంతసాగరం( మేజర్ న్యూస్)** ముందస్తు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులు ప్రక్రియ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కలిగి కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని బిఎల్ఓ లకు ఆత్మకూరు డివిజన్ ఆర్డీవో కే మధులత తెలిపారు.మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఓటర్ల నమోదు ప్రక్రియపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో ఇప్పటివరకు సాగించిన ప్రక్రియపై చర్చించారు. 18 సంవత్సరాలు నిండిన వయోజనులు మండల వ్యాప్తంగా 1901 మంది ఉన్నారని వారు ఓటు నమోదు కు దరఖాస్తు చేసుకున్నారా లేదా అని ఆరా తీశారు. లేకుంటే ఫామ్ 6 ద్వారా నూతన ఓటరు నమోదును జనరేట్ చేయాలని ఆ ప్రక్రియకు ముందు ఇదివరకే ఎవరైనా దరఖాస్తు చేసుకుని ఉన్నారా అని ముందస్తు విచారణ చేపట్టాకే తర్వాత ముందుకు వెళ్లాలని ఆమె బిఎల్ఓ లకు సూచించారు. చనిపోయిన వారిని ఫామ్ 7లో చేర్చి ఓటర్ జాబితా నుండి వారిని తొలగించే కార్యక్రమానికి ముందుగా మృతుల కుటుంబీకులకు లేదా బంధువులకు 13, 14 నోటీసులు ఇచ్చి వారికి తెలియజేయాలని వారి అంగీకారాన్ని వ్రాతపూర్వకంగా తీసుకోవాలని ఆమె తెలిపారు. ఓటర్ల కు సంబంధించి ఏవైనా మార్పులు చేయాల్సి వచ్చిన నేపథ్యంలో ఫామ్ 8 ద్వారా ప్రక్రియ సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల నమోదు తొలగింపుల విషయంలో ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు పక్కాగా సేకరించాలని సూచించారు. బిఎల్ఓ లకు ఇచ్చిన ప్రత్యేక యాప్ ల ద్వారా వివరాలను ఎప్పటికప్పుడు పొందుపరచాలని కొనసాగించే క్రమంలో అశ్రద్ధ వహించరాదని తప్పిదాలు దొర్లిన ఉన్న పొరపాట్లను సరి చేయకపోయినా భవిష్యత్తులో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని జాగ్రత్త వహించాలని ఆర్డీవో సూచించారు. ఇక ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ నమోదు, తొలగింపు, వివరాల సేకరణ పక్కాగా నిర్వహించాలని తాసిల్దార్ సుభాషిని బిఎల్ఓ లను కోరారు.

## 19న ఆల్ ఇండియా ఓపెన్ చెస్ పోటీలు.

**నెల్లూరు స్పోర్ట్స్ మేజర్ న్యూస్:**రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదిన కొవ్వూరు మండలం, గన్నవరంలోని గీతాంజలి ఇంజనీరు కాలేజీ నందు ఆదివారం ఉదయం 10గంటలకు ఇందిరా గాంధీ స్మారక ఆల్ ఇండియా ఓన్డే ఓపెన్ చెస్ క్రీడా పోటీలు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై. సుమన్ తెలిపారు.ఈ పోటీలల్లో గెలుపొందిన క్రీడాకారులకు రూ.1,00,000/- (లక్ష రూపాయల) ప్రోత్సాహక నగదు బహుమతితో, పాటు 10 స్మార్ట్ వాచ్స్, జ్ఞాపికలు, పతకాలు, ప్రశంసపత్రాలతో బహుకరించడమే కాకుండా వివిధ వయోవిభాగాల నందు మంచి ప్రతిభ చూపిన జూనియర్స్ కూడా ప్రోత్సాహక బహుమతులతో సత్కరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులకు ఉచిత బోజన,రవాణ, వసతి సౌకర్యాలను గీతాంజలి కళాశాల యజమాన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.పై పోటీలకు దేశవ్యాప్తంగా 200మంది అగ్రశేణి క్రీడాకారులతో పాటు ఫీడే(ప్రపంచ చదరంగం సమాఖ్య) టైటిల్ క్రీడాకారులైన ఇంటేర్నేషనల్ మాస్టర్స్, ఫీడే మాస్టర్స్, ఉమెన్ ఫీడే మాస్టర్స్ కూడా తమ పేర్లను నమోదు చేసుకొని ఈ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.ఆసక్తిగల క్రీడాకారులు తమ పేర్లు నమోదు కోరకు, మరిన్ని వివరాలకు కోరకు టోర్ని నిర్వహకులుయస్.వెంకటేష్ - 9145629999 ఫోను నెంబరు నందు సంప్రదించవలసిందిగా కోరారు.

## తల్లిని రోకలిబండతో కొట్టి హతమార్చిన కొడుకు...





**పొదలకూరు మేజర్ న్యూస్..**కన్నతల్లిని ఓ కొడుకు రోకలిబండతో కొట్టి హతమార్చిన ఉదంతం పొదలకూరు మండలం అంకుపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. మంచం పై పడుకొని ఉన్న తల్లి అంకమ్మను (70) మద్యం మత్తులో ఉన్న కొడుకు ప్రసాద్ రోకలితో కొట్టి హత్య చేశాడు. రాపూరు సిఐ సంఘటన స్థలాన్ని సందర్శించారు. వృద్ధురాలి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం రాపూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కండలేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన... గ్రంథాలయ అధికారి.రవీంద్ర రెడ్డి...



**సంగం. మేజర్ న్యూస్.**సంగం లైబ్రరీలో లైబ్రేరియన్ రవీంద్రారెడ్డి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా బుధవారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై నాగార్జున రెడ్డి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పుస్తకం ప్రతినిత్యం చదవటం వలన,వివేకం జ్ఞానం,వికాసము, మంచి తెలివితేటలతో ముందుకు వెళ్లచ్చని తెలియజేశారు. పుస్తక పఠనం వలన ,మంచి జ్ఞానం, తో పాటు ఉద్యోగాలలో స్థిర పడవచ్చు అన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా ఖాళీ సమయాలలో,గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మదార్ భాష తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో విస్తృతంగా కాకర్ల సేవలు-చంద్రారెడ్డి





**సీతారామపురం మేజర్ న్యూస్** కష్టాలలో ఉన్న ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ రూపంలో కాకర్ల సురేష్ తన చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల ద్వారా కష్టాలలో ఉన్న నిరుపేద ప్రజలకు ఎంతో సహాయం చేశారని మారం రెడ్డి పల్లి సర్పంచ్ గాజులపల్లి చంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం నాడు మారంరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన కాకర్ల సంజీవని ఆరోగ్య రథాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో అడిగిన అన్నం పెట్టని పరిస్థితుల్లో, కష్టం ఎక్కడున్నా, సమస్య ఎక్కడున్నా, శుభకార్యం ఎక్కడున్నా ,తన వాలంటీర్ల ద్వారా తెలుసుకొని మరి కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థిక సహాయం, పెళ్ళికానుక, ఉచితంగా అన్నదానం, నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ తరగతులు లాంటి కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గ ప్రజల మనసు గెలుచుకున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ కు నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని తెలిపారు. నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకేష్, సైకిల్ గుర్తు ప్రజల్లో కనిపిస్తుంది అంటే దానికి కారణం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సేవలేనని గుర్తు చేశారు. గతంలో చాలామంది ఎన్నికల కోసం ట్రస్ట్ ల పేరుతో హడావిడి చేసే వారిని, కానీ రెండు సంవత్సరాల నుంచి ఉదయగిరి ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెడుతూ, తెలుగుదేశం కార్యకర్తల కు సైతం తెలుగుదేశంపార్టీ బ్రతికే ఉంది అనే విధంగా నాయకులను కార్యకర్తలను ట్రస్ట్ సేవల్లో అవకాశం కల్పిస్తూ ప్రజలకు తెలుగుదేశం పార్టీని దగర చేశారని తెలిపారు. అనంతరం ముత్తూరు సుమన్ మాట్లాడుతూ 121 మంది కి వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని, 93 మందికి కంటిచూపు పరీక్షలు చేసి కంటి సమస్యను డాక్టర్ గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువ క్రీడాకారిణికి లక్ష ఆర్థిక సహాయం చేసిన వి.పి.ఆర్

**వింజమూరు మేజర్ న్యూస్** నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి. ఉదయగిరి నియోజకవర్గం వింజమూరుకు చెందిన యువ క్రీడాకారిణి, జంప్ రోప్ విభాగంలో విశేష ప్రతిభ చూపుతున్న జిల్లెల వెంకట హర్షిణికి లక్ష ఆర్థిక సహాయం చేశారు. వింజమూరుకు చెందిన వెంకట హర్షిణి.. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు. సదరు బాలిక జంప్ రోప్ క్రీడా విభాగంలో ఇప్పటికే జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక పతకాలు సాధించారు. జాతీయ స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ చూపుతున్నారు. అయితే డిసెంబరులో థాయిలాండ్ దేశంలో నిర్వహించే అంతర్జాతీయ పోటీలకు వెళ్లేందుకు బాలిక తండ్రి శ్రీనివాసులు ఆర్థిక స్తోమత అంతంత మాత్రమే. దాంతో బాలిక ప్రతిభను గుర్తించిన వైసీపీ వింజమూరు నాయకులు గణపం బాలకృష్ణా రెడ్డి.. ఈ విషయాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. బాలిక ప్రతిభను తెలుసుకున్న ఆయన.. బాలికను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు లక్ష రూపాయలు తన సొంత నిధులు అందించి ఆదుకున్నారు. దాంతో బాలిక, ఆమె తల్లిదండ్రులు సంతోషం



వ్యక్తం చేశారు. ఆర్థిక సహాయం అందించిన శ్రీ వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## ఓటు ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల కేంద్రంలోని శ్రీ నేతాజీ డిగ్రీ కళాశాలలో వయోజనులు అయిన విద్యార్థినీ విద్యార్థులకు తహసీల్దార్ చొప్పా రవీంద్రబాబు నేతృత్వంలో ఓటు యొక్క ఆవశ్యకత గురించి అధికారులు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఓటర్లుగా నమోదు పరచుట కొరకు మరియు చైతన్యం తేవడం కోసం ఎన్నికల కమిషనర్,జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు విరివిగా సదస్సులు జరుపుతున్నామని తహసీల్దార్ తెలియజేశారు.ఈ నేపథ్యంలో నేతాజీ డిగ్రీ కళాశాలలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు విద్యార్థులతో కార్యక్రమం చేపట్టారు.ఓటరుగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి



వయోజనులు నమోదు కావలసిన మరియు తమ ఓటును సద్వినియోగ పరుచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 123 ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రాజా రమేష్ (ప్రేమ్ కుమార్ (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ సోమశిల ప్రాజెక్టు ఆత్మకూరు) మరియు సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి,వింజమూరు తహసీల్దార్ రవీంద్రబాబు,విద్యా సంస్థల అధినేత కెవి రత్నం, ప్రిన్సిపాల్ గురిజాల గోపి,వారి సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఓటరు నమోదు. సవరణలపై సూచనలు...

## తాసిల్దార్ నాగరాజు...

సంగం.మేజర్ న్యూస్.తహసీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ నాగరాజు బి ఎల్ ఓ లతో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన ఓటరు నమోదు,సవరణలపై వారికి పలు సూచనలు,సలహాలు చేశారు. జీరో డోర్ నంబర్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నుండి 21 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు నూతన ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా ప్రజలు ఓటరు జాబితా పరిశీలించి సవరణలు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు



# హెడ్స్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచినవిద్యార్థులకు పురస్కారాలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు జాతీయ రాష్ట్ర జిల్లాస్థాయి ఆటల పోటీల్లో వివిధ రంగాల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు హెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల ను అందజేశారు బాలల దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా అనుమసముద్రం గ్రామంలోని హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు సొంత నిధులతో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అవార్డులను అందజేశారు దివంగత వెలగపాటి శివరామయ్య చెన్నమ్మ జ్ఞాపకార్థంగా జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో ఆటల పోటీలు డ్రాయింగ్ వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను శాలువాలు కప్పి సంస్థ సర్టిఫికెట్ బహుమతులను అందజేసి సన్మానించారు ఈ సందర్భంగా ఎంఈఓ 2 డి సాయిప్రసాద్ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులను శాలువాలు కప్పి పూల బొకేలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంఈఓ 2 డి సాయిప్రసాద్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మండలంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో గొప్ప విషయమని సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లను కొనియాడారు మాజీ ఎంపీటీసీ సభ్యులు షేక్ షబ్బీర్ మాట్లాడుతూ మండలంలో ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఉన్నా హెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉండి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు ఇంకా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఠాగూర్ కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి కావలి ఎడవల్లి ఏఎస్పేట ప్రధానోపాధ్యాయులు ఓ వెంకటేశ్వరరావు శ్రీధర్ రిటైర్డ్ డ్రాయింగ్ ఉపాధ్యాయులు వి రత్నం కేజీబీవీ ఉపాధ్యాయులు సి ఆర్ పి లు రఫీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చైర్ పర్సన్ కటకం దీపికకు జన్మదిన వేడుకలు











### శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య . వైసీపీ నాయకులు

తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక జన్మదిన వేడుకలను బుధవారం నాయుడుపేట ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చైర్ పర్సన్ కటికం దీపిక కు శాలువాలు కప్పి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి పలువురు వైసిపి నాయకులు చైర్ పర్సన్ దీపికకు శాలవాలు కప్పి పూలమాలవేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, సచివాలయ కన్వీనర్ చదలవాడ కుమార్, సచివాలయ మండల కన్వీనర్ ఒట్టూరు కిషోర్ యాదవ్. కౌన్సిలర్ కావేరి పాకం అశోక్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసులు నాయుడు. సంజీవయ్య యువసేన పట్టణ అధ్యక్షుడు పోట్లపూడి రాజేష్. గ్రామదేవత శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గందవల్లి సిద్దయ్య, వైసిపి ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కటకం జయరామయ్య, కౌన్సిలర్ ధారా రవి. మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ జరిగిన. మున్సిపల్ కౌన్సిలర్ సరిత. పైన మల్లికార్జున్ రెడ్డి. నల్లూరు ప్రకాష్ ,పేట చంద్రారెడ్డి, కాంట్రాక్టర్ చంద్రారెడ్డి. కుబేరుమణి షేక్ రహమతుల్లా,మెస్ భాస్కర్ రెడ్డి,చేవూరు చెంగయ్య, ముత్యాల రెడ్డి, సాదు మోహన్ తోపాటు మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ కార్మికులు పట్టణ ప్రజలు వ్యాపారస్తులు పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డితో మాజీ మంత్రి నారాయణ భేటీ

### 2024లో గెలుపుపై సుదీర్ఘ చర్చ



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు గోమతి నగర్ గూడూరు భాస్కర్‌రామిరెడ్డి నగర్‌లో ఉన్న జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డిని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 2024లో టీడీపీ – జనసేన కలిసి పని ఎలా చేయాలి...వైసీపీ అరాచక పాలనకి ఎలా స్వస్థి పలకాలన్న దానిపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగరాధ్యక్షులు మామిడాల మధు, పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ విగ్రహాన్ని సుందరికరించాలని మేయర్ కు వినతి



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నగరంలోని ఆర్ టి సి బస్టాండ్ వద్ద ఉన్న దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహాన్ని సుందరీకరించాలని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ కు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, పిసిసి సభ్యులు తలారి బాలసుధాకర్ వినతి పత్రం సమర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బాలసుధాకర్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పెయింటింగ్ వేయించి ఆ ప్రాంతంలో పూల అలంకరణతో సుందరీకరించాలనిమేయర్ స్రవంతి జయవర్ధన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఫజులుద్దీన్, సాయి రామ్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్.సి.ఆర్



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజన్ న్యూస్** నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక. జన్మదిన%శీ% సందర్భంగా. బుధవారం కటకం దీపిక నివాసంలో నాయుడుపేట కు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎన్ సి ఆర్ మరియు వారి బృందం నేటి ఉదయం ఆమె నివాసనికి చేరుకుని శాలువాలతో సత్కరించి. కేక్ కట్ చేసి కటకం దీపిక కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు..ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతోసుఖ సంతోషాలతో,ఆమె ఉండాలని.ఆశీర్వదించారు.... ఆకాంక్షించారు... ఈ కార్యక్రమంలో ఆయన వెంట, వైఎస్ఆర్ సీపీ నాయకులు రాహుల్, అన్న మేటి చంద్ర రెడ్డి, పేట చంద్రారెడ్డి, కటకం జయరామయ్య తదితరులు పాల్గొన్నారు...